సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు జిల్లా నలుమూలలు నుంచి అర్జీదారులు తరలివచ్చారు. కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్, డీఆర్వో సత్యనారాయణ వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడంతోపాటు అర్జీదారులతో మాట్లాడాలన్నారు. డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు సంబంధిత అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. వివిధ సమస్యలపై 108 వినతులు వచ్చాయి. రెవెన్యూ క్లినిక్‌కు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయగా.. ప్రత్యేక ఉపకలెక్టర్లు భూసంబంధ సమస్యలపై 157 వినతులు స్వీకరించారు. అర్జీదారులు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పిల్లలు, కిశోర బాలికల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. మండలంలోని కొండకొప్పాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ నివారించడం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రక్తహీనతను నివారించడం, పోషకాహార స్థితిని పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి అచ్యుత కుమారి పాల్గొన్నారు.

★ గ్రామీణాభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి సోమవారం వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

వైకాపా మొదలెట్టింది.. కూటమి కొనసాగిస్తోంది

సెంటర్ ఫర్ లిబర్టీ ఛైర్మన్ ఏబీ వెంకటేశ్వరరావు

అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రేమ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఏబీ వెంకటేశ్వరరావు

అనకాపల్లి పట్టణం, కొత్తూరు, న్యూస్‌టుడే: క్వారీల నుంచి గ్రావెల్, బండ రాళ్లను తరలించే వాహనాల నుంచి ఏఎంఆర్ సంస్థ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సిబ్బందితో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తోందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత ఐపీఎస్ అధికారి, సెంటర్ ఫర్ లిబర్టీ ఛైర్మన్ ఏబీ వెంకటేశ్వరరావు డిమాండు చేశారు. అనకాపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎంఆర్ సంస్థ నిర్వాహకులపై సోమవారం సీఐ ప్రేమ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టోల్ గేట్ పెట్టి డబ్బులు వసూలు చేసే అధికారం ఏఎంఆర్ సంస్థకు లేదన్నారు. అక్రమంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ దందా సాగిస్తుంటే.. అడ్డుకోవాల్సిన ప్రతిపక్షం మిన్నకుండి పోతోందన్నారు. అధికార, ప్రతిపక్షాల నాయకులకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇది మొదలుకాగా, కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రాన్ని మరో బిహార్‌గా మారుస్తున్నారని దుయ్యబట్టారు. పోలీసులు కేసు నమోదు చేయకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం కొనసాగిస్తామన్నారు. అంతకుముందు మార్టూరు వద్ద ఏఎంఆర్ సంస్థ ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద సీపీఎం, సీపీఐ నాయకులతో కలిసి ధర్నా చేశారు.

సందడిగా పాసింగ్ ఔట్ పరేడ్

విజయనగరం, న్యూస్‌టుడే: పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లు వెన్నెముక అని హోం మంత్రి అనిత అన్నారు. మహిళా కానిస్టేబుళ్లు ఉంటే.. స్టేషన్‌కు వచ్చే బాధిత మహిళలకు మరింత ధైర్యంగా ఉంటుందన్నారు. విజయనగరంలోని పోలీసు శిక్షణ కళాశాలలో సోమవారం పాసింగ్ ఔట్ పరేడ్ సందడిగా జరిగింది. కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి శిక్షణ పూర్తి చేసుకున్న వారిని పురస్కారాలతో సత్కరించారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బాధితులకు సత్వర న్యాయం అందించేలా సిబ్బంది చొరవ చూపాలని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 45 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

డబ్బులు ఇవ్వనందుకు వ్యాపారి హత్య

నిందితుల్లో ఒకరు అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ బి.మోహనరావు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి వాసి కర్రి వరప్రకాశరావు హత్య కేసును పట్టణ పోలీసులు ఛేదించారు. డబ్బుమార్పిడే హత్యకు కారణమని నిర్ధారించారు. నిందితుల్లో ఒకరిని సోమవారం అరెస్టు చేసి ఎలమంచిలి కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించి పరవాడ డీఎస్పీ బి.మోహనరావు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎలమంచిలిలో పాత కార్ల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న కర్రి వరప్రకాశరావు ఈనెల 16న వ్యాపారం నిమిత్తం రాజమహేంద్రవరం వెళ్లి తిరిగిరాలేదు. ఇతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రకాశరావు, గాజువాకకు చెందిన చీమకుర్తి జగదీష్, ముమ్మిడివరానికి చెందిన కూడిపూడి రామాంజనేయులు, అమలాపురానికి చెందిన కేదార్‌శెట్టి నాగవిజయగణేష్, ప్రకాశరావుకు మాత్రమే తెలిసిన రమేష్‌తో కలసి డబ్బుమార్పిడి వ్యవహారం కోసం రాజమహేంద్రవరంలో కలిశారు. ఈ వ్యవహారంలో విజయగణేష్ రూ.10 లక్షలు నష్టపోయాడు. నష్టపోయిన సొమ్మును నలుగురు సమానంగా భరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఒక్కొక్కరు రూ.2.50 లక్షలు చెల్లించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం గాజువాకకు చెందిన జగదీశ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడంతో అతన్ని విడిచిపెట్టారు. వరప్రకాశరావు ఇవ్వలేకపోవడంతో ఇతన్ని హత్య చేశారు. ఈనెల 18న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం, గోడితిప్ప గ్రామంలో శ్మశానవాటిక వద్ద హత్య చేశారని దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం మృతదేహాన్ని రాజమహేంద్రవరంలోని ధవళేశ్వరం బ్రిడ్జి కింది నుంచి గోదావరి నదిలో పడేశారు.

మృతదేహం కోసం ఎంత గాలించినా ఇప్పటి వరకూ దొరకలేదు. హత్య కేసులో కూడిపూడి రామాంజనేయులు, నాగవిజయగణేష్, చీమకుర్తి జగదీశ్ మరో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారని గుర్తించాం. వీరిలో విజయగణేష్‌ను అరెస్టు చేశామని, ఈ కేసును అమలాపురం పోలీసులకు బదిలీ చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. విలేకర్ల సమావేశంలో సీఐ ధనుంజయరావు, ఎస్సైలు సావిత్రి, రామకృష్ణ పాల్గొన్నారు.

శ్రీ సాగర్ హెల్త్‌కేర్
పూడిమడక రోడ్, అనకాపల్లి. సెల్: 8985226060, 8500226116
డా॥ K.V.రవితేజ MD, DM; Endocrinologist
ప్రతి బుధవారం ఉదయం 9 గం॥ల నుండి 1.00 గం॥ల వరకు అందుబాటులో ఉంటారు.
☛ డయాబెటిస్, థైరాయిడ్ స్పెషలిస్ట్
☛ హార్మోన్స్ ఎక్స్‌పర్ట్ ☛ బరువు నియంత్రణ

ఆత్మవిశ్వాసం 'ఇంతి'ంతై..!

మునగపాక, న్యూస్‌టుడే: విద్యార్థినులు, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు సూచించారు. పాటిపల్లి కేజీబీవీలో రాణిలక్ష్మీబాయి డిఫెన్స్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. బాలికల్లో మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తోందన్నారు. జిల్లా అధికారిణి జమీమా, కరాటే ఇన్‌ఛార్జి అప్పారావు, కోచ్ శివ, ప్రధానోపాధ్యాయిని ప్రమీల, సహోపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 98482 49289, E-mail: sbi.10077@sbi.co.in
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి **ఋణగ్రహీత: శ్రీ అజయ్ బిశ్వంత్ కల్వార్,** తండ్రి: బిశ్వంత్ కల్వార్, డి.నెం. 1-192/ఎ, ఎస్‌బిఐ బ్రాంచ్ దగ్గర, పూడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531001. **వేరొక చిరునామా: శ్రీ అజయ్ బిశ్వంత్ కల్వార్,** తండ్రి: బిశ్వంత్ కల్వార్, ఎంప్లాయ్ కోడ్: 10600744, ప్రకుఖ డిపార్ట్‌మెంట్, అభిజిత్ ఫెర్రోటెక్ లిమిటెడ్, ప్లాట్ నెం.50 & 51, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011, **వేరొక చిరునామా: శ్రీ అజయ్ బిశ్వంత్ కల్వార్,** తండ్రి: బిశ్వంత్ కల్వార్, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, బ్లాక్ నెం.6, మెస్సర్స్ శ్రీ కృతి ఇన్‌ఫ్రా, చోడపల్లి గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011, **సహ-ఋణగ్రహీత: శ్రీమతి చబిత కల్వార్,** భర్త: అజయ్ బిశ్వంత్ కల్వార్, డి.నెం. 1-192/ఎ, ఎస్‌బిఐ బ్రాంచ్ దగ్గర, పూడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011. వారు **డిమాండ్ నోటీసు ప్రకారం (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.09.08.2024) తేది.09-08-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.22,29,731/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత **బకాయి మొత్తము తేది.24.09.2026 నాటికి రూ.29,56,585/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల యాభై ఆరు వేల అయిదు వందల ఎనభై అయిదు రూపాయలు మాత్రమే) + **తేది: 25.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది.16-10-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 16-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
శ్రీ అజయ్ బిశ్వంత్ కల్వార్ మరియు శ్రీమతి చబిత కల్వార్ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, యలమంచిలి సబ్-రిజిస్ట్రార్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామం & పంచాయితీ యొక్క సర్వే నెం.218లోని పైన చెప్పబడిన ప్లాట్లు మరియు డిటిసిపి, హైదరాబాద్‌చే ఆమోదం పొందిన లే-అవుట్, RDDTP, విశాఖపట్నం యొక్క సి.నెం.1091/2009/వి, రిఫరెన్స్ నెం.338/2008/వి/1, తేది:16.07.2009, నిర్ధారించిన టి.ఎల్.పి నెం.50/2009/వి నందు ప్లాట్ నెం.135 యొక్క తూర్పు వైపున "మెస్సర్స్ శ్రీ కృతి ఇన్‌ఫ్రా, ప్లాట్ నెం.134 వద్ద గల మొత్తం విస్తీర్ణం 750 చ॥గ॥లులోని విస్తీర్ణం 450 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 37.5	16,65,000/-	1,66,500/-	10,000/-	29-09-2026 నుండి 15-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

చ॥గ॥లు లేదా 31.354 చ॥మీ॥లులోని "బ్లాక్ నెం.6" యొక్క నాల్గవ అంతస్తులోని సూపర్ బిల్టప్ ఏరియా 900.06 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.402తో కలదు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల విస్తీర్ణంలో కార్ పార్కింగ్‌తో **శ్రీ అజయ్ బిశ్వంత్ కల్వార్, తండ్రి: శ్రీ బిశ్వంత్ కల్వార్ గారికి చెందినది. (రిజిష్టర్డు అమ్మకం డీడ్ దస్తావేజు నెం.9856/2021, తేది:30.12.2021 ప్రకారం) ప్లాట్‌కు హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.133, **దక్షిణం** : ప్లాటు నెం'లు.138 & 139, **పడమర** : ప్లాటు నెం.135లోని మిగిలిన స్థలం, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు: తూర్పు** : 90 అ॥లు లేదా 27.432 మీ॥లు, **దక్షిణం:** 75 అ॥లు లేదా 22.860 మీ॥లు, **పడమర** : 90 అ॥లు లేదా 27.432 మీ॥లు, **ఉత్తరం** : 75 అ॥లు లేదా 22.860 మీ॥లు. **ఫ్లాట్ నెం.402కు హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.401 తరువాత సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** 40 అ॥ వెడల్పు రోడ్డు వైపుకు సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్.

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను లేదా **CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.98482 49289** వారిని సంప్రదించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:24-09-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నీరు తీద్దాం.. ఆయువు పోద్దాం

ముంపు పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ..

రైతేరాజు

న్యూస్‌టుడే, అనకాపల్లి

ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఈ ఏడాది జిల్లాలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. వరికి ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేయడం మేలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సూచించారు.

★ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి తీవ్ర వాయుగుండంగా మారడంతో గత వారం కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలన్నీ ముంపునకు గురయ్యాయి. ఇప్పుడు పొలాలను దమ్ము చేసి నాట్లు వేద్దామంటే వరినారు ముదిరిపోయింది. ముదురు నారుతో నాట్లు వేస్తే పెట్టుబడి ఖర్చులూ రాని పరిస్థితి. ఇప్పటికే నాట్లు వేసిన వరితోపాటు చెరకు, మినుము, పెసర, కూరగాయల తోటలు వర్షానికి దెబ్బతిన్నాయి. వర్షాలు తెరిపిచ్చినా.. ఎగువ నుంచి వస్తున్న వరదతో లోతట్టు ప్రాంతాల్లోని పొలాలన్నీ నేటికీ ముంపులోనే ఉన్నాయి.

★ రోజులు గడుస్తున్నా.. నీరు తొలగకపోవడంతో నష్టం మరింత పెరిగే ఆస్కారం ఉంది. ఈ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు పలు సూచనలు చేస్తున్నారు.



① ప్రస్తుతం వరి పిలక దశలో ఉంది. పొలంలో ఎక్కువగా ఉన్న నీటిని తొలగించాలి. జిల్లాలో శ్రీకాకుళం సన్నాలు రకం ఎక్కువగా వేశారు. వరి పంటకు ఎండాకు, మానిపండు, మాగుడు తెగులు, ఆకుముడత, దోమపోటు పెరిగే ఆస్కారం ఉంది. తెగుళ్లు సోకకుండా ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ ద్రావణం పిచికారీ చేయాలి. నిల్వ నీటిని బయటకు తీసిన తర్వాత ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ వేయాలి.

② గెలలతో చెట్లు పడిపోతే వాటిని కోసి మార్కెట్ చేసుకోవాలి. ఐదు నుంచి ఏడు నెలలు వయసున్న తోటలు విరిగిపోతే పిలకలు ఉంచి మిగిలినవి తొలగించాలి. ప్రతి పిలకకు 25 రోజులకు ఒకసారి వంద గ్రాముల యూరియా, 80 గ్రాముల ఎంవోపీ వేయాలి.

③ పైరు ముంపునకు గురైతే చిత్తపురుగు, తామర పురుగు, తెల్లదోమ సోకే ఆస్కారం ఉంది. చిత్త పురుగులు, తామర పురుగుల నివారణకు లీటరు నీటిలో ఒక గ్రాము ఎసిఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలి. తెల్లదోమ నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పల్లాకు తెగులు సోకితే మొక్కలను పీకి కాల్చేయాలి. తెల్లదోమ వల్ల పల్లాకు తెగులు సోకుతుంది. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

④ చెరకు తోటల్లో చేరిన నీటిని వీలైనంత వరకు తొలగించాలి. పడిపోయిన తోటలను నిలుపుకోవాలి. ముదిరిన తోటలు త్వరగా కోలుకోవడానికి నీటిని తీసిన వెంటనే ఎకరాకు 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ అదనంగా వేయాలి. మొవ్వ కుళ్లు ఆశించే ఆస్కారం ఉంది. నివారణకు కార్బండిజమ్ గ్రాము / మ్యాంకోజెబ్ మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి చల్లాలి. నీరు నిలిచిన తోటల్లో తెల్లఈగ సోకే ఆస్కారం ఎక్కువగా ఉంది. నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు / డైమిథోయేట్ 1.7 మి.లీ. మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పక్వదశకు వచ్చిన తోటలు పడిపోతే వీలైనంత త్వరగా గడలను నరికి బెల్లం తయారీ చేయాలి.

పుట్టగొడుగుల పెంపకంతో ఉపాధి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వినూత్నంగా ఆలోచిస్తే ఉపాధికి ఢోకా ఉండదు. ఇంటి వద్దే ఉంటూ తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని నిరూపిస్తున్నారు పాయకరావుపేట మండలం ఎస్.నర్సాపురం గ్రామానికి చెందిన మహిళా రైతు పల్లేల పావని. ఇంటి వద్ద ఖాళీగా ఉండకుండా ఆదాయ మార్గాలపై దృష్టిసారించారామె. సామాజిక మాధ్యమాల్లో చూసి పుట్టగొడుగుల పెంపకాన్ని ఎంచుకున్నారు. ఇంట్లోని గదులను వ్యవసాయ క్షేత్రంగా మార్చారు. వరి గడ్డిని సేకరించి రెండేళ్ల కిందట సాగుకు శ్రీకారం చుట్టారు.

ఇంట్లో పుట్టగొడుగుల పెంపకం

★ వరి గడ్డిని 22 గంటలపాటు నీటిలో నానబెడుతున్నారు. తర్వాత నీరంతా పోయేలా ఐదు గంటలు ఆరబెడుతున్నారు. బెడ్‌లు తయారు చేసి సీడ్ వేస్తున్నారు. 21 నుంచి 25 రోజుల పాటు చీకటి గదిలో ఉంచి తర్వాత బ్యాగుల్లోకి మారుస్తారు. 15 రోజుల్లో పుట్టగొడుగుల పంట చేతికొస్తుంది.

★ మిల్కీ మష్రూమ్‌కు మార్కెట్‌లో గిరాకీ ఉంది. పది కేజీల పుట్టగొడుగులు పెంచేందుకు విత్తనానికి, కవర్లకు కలిపి రూ.3 వేల వరకు పెట్టుబడి అవుతోంది. విడతకు 20 కేజీల విత్తనాన్ని పెంచుతున్నారు. సగటున రూ.20 వేల ఆదాయం వస్తోంది. ఇంటి వద్ద కేజీ రూ.200 చొప్పున, హోల్‌సేల్ వ్యాపారులకు రూ.170 చొప్పున విక్రయిస్తున్నట్లు **పావని** తెలిపారు.

మిరియాల పాదులు..

వడలి పోతున్నాయా

?: కాఫీలో అంతర పంటగా మిరియాలు సాగు చేస్తున్నా. పాదులు ఎండిపోయి వాడిపోతున్నాయి. ఏం చేయాలి. **-రామచంద్రరావు, పెదవలస**

✔: తోటల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి. ఆకులపై పసుపు రంగు మచ్చలు కనిపిస్తే మెటలాక్సిల్ /మాంకోజెట్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

?: రెండు ఎకరాల్లో కాయగూరలు సాగు చేస్తున్నా. ఇటీవల కురిసిన వర్షాలు దిగుబడులపై ప్రభావం చూపుతాయా. పంటకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలేంటి. **– రామ్మూర్తి, చౌడుపల్లి**

✔: ఆకుకూరలైనా, కాయగూరలైనా పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అధిక వర్షాల వల్ల కాయగూరలకు శిలీంద్ర తెగులు ఆశించవచ్చు.

?: మొక్కజొన్నలో అంతర పంటగా అల్లం సాగు చేస్తున్నా. దుంపకుళ్లు తెగులు ఆశించింది. నివారణకు ఏం చేయాలి. **– గురుమూర్తి, తాజంగి**

✔: అల్లం, పసుపులో దుంప కుళ్లు తెగులు ఆశించినట్లు గుర్తిస్తే మొక్కలను పూర్తిగా తొలగించాలి. విత్తనశుద్ధి ద్వారా చాలా వరకు ఈ తెగులును నియంత్రించవచ్చు.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త **డాక్టర్ వి.రమణ** సమాధానాలు ఇచ్చారు. **– న్యూస్‌టుడే, చింతపల్లి**

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సలహా

సాగులో సందేహాల నివృత్తికి అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి** సమాధానాలు ఇస్తారు. మంగళవారం ఉదయం 10–11 గంటల మధ్య **94411 80043** నంబరులో సంప్రదించవచ్చు.

మార్కెట్‌లో బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా రంగు, మధ్య రకం బెల్లం ధరలు పెరిగాయి. నాసి రకం ధరలు తగ్గాయి. రంగుల ధరలు వంద కేజీలకు రూ.195, మధ్య రకాలు రూ.120 ధరలు పెరగగా, నాసి రకాలు రూ.200 తగ్గాయి.

రకం	రంగులు	మధ్య	నాసి
గత వారం (రూ.)	5,525	4,785	4,600
ఈ వారం (రూ.)	5,720	4,905	4,400

పురుగుమందు తాగిన రైతు మృతి

మునగపాక: మద్యంలో పురుగుమందు కలిపి తాగిన రైతు చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఇందుకు సంబంధించి మునగపాక పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మునగపాక మండలం పల్లపు ఆనందపురానికి చెందిన రైతు ధర్మిశెట్టి సత్యారావు (39) ఈనెల 17న మద్యంలో పురుగుమందు కలిపి తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను అనకాపల్లి వందపడకల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖకేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ ఆదివారం రాత్రి మూడు గంటలకు మృతిచెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

రాజయ్యపేటలో బంగారం చోరీ

బాధితురాలితో మాట్లాడుతున్న సీఐ మురళి

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం రాజయ్యపేటలో భారీ చోరీ జరిగింది. సీఐ జె.మురళీ సోమవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చోడిపల్లి చిట్టెమ్మ ఆదివారం ఇంటి నుంచి తలుపులకు తాళాలు వేయకుండా సమీపాన ఉన్న తెలిసిన వారింటికి వెళ్లింది. కొంత సేపటి తర్వాత వచ్చిన చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో పాటు, ఇంట్లోని ట్రంక్ పెట్టె కనిపించలేదు. చుట్టూ పరిశీలించగా, ఇంటి వెనుక తుప్పల్లో పడి ఉండటంతో వెళ్లి వెతకగా ఇందులో దాచి ఉంచిన నాలుగు తులాల బంగారు వస్తువులు, 20 తులాల వెండి పట్టీలు చోరీకి గురైనట్లు గుర్తించింది. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, దీనిపై సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	134	130
లైవ్	161	150
డ్రెస్‌డ్	250	270
స్కిన్‌లెస్	282	280

లారీ బోల్తా.. నలుగురికి గాయాలు

ఎలమంచిలి గ్రామీణం: జాతీయ రహదారిపై కొక్కిరాపల్లి వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. భీమవరం నుంచి అనకాపల్లి వస్తున్న లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో రోడ్డు మధ్యలో డివైడర్ పై నుంచి దూసుకుపోయింది. అదే సమయంలో విశాఖ నుంచి అమలాపురం వెళ్తున్న కారును ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న అమలాపురానికి చెందిన సి. హేమంత్, సి. వీరయ్య, కె. రమేష్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన లారీ డ్రైవర్ ఎం. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నిలిచిన విద్యుదుత్పత్తి

పరవాడ: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ మూడో యూనిట్‌లో సోమవారం ఉదయం విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. 500 మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యం గల ఈ యూనిట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో సంస్థ అధికారులు ఉత్పత్తిని నిలిపివేశారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే యూనిట్‌లో ఉత్పత్తిని పునఃప్రారంభించనున్నారు.

AUTO
VEHICLES WANTED
7 Seater పెట్రోల్/ డీజిల్ కారు పర్సనల్‌గా తిరుగుటకు Monthly లీజుకు (2000 కి॥మీ॥ Per Month) కావలెను, వైజాగ్. ✆ 9063363333.

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES
ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు, స్కూల్స్/ కాలేజీలు, స్థిరాస్తులపై తక్కువ వడ్డీకి/ లోన్స్/ టేకోవర్ లోన్స్ మా ఫైనాన్స్ ద్వారా ఇవ్వబడును. నో సిబిల్/నో బ్రోకర్స్, వైజాగ్. Ph: 9491314477

REAL ESTATE
PLOT FOR SALE
VZM ROAD
రఘు కాలేజీ దగ్గర భూమాత వారి NRI రాయల్ VUDA లేఔట్‌లో 183 చ.గ N/F ప్లాట్ నెం : 107 అమ్మకం. ఫోన్: 8686 99 77 00

JOBS
Nestwell Builders and developers need marketing agents for real estate office 9848480553, 9848480543 Visakhapatnam.
Required A Collection Excutives 4-5Yrs Exp. & Female Tellecaller in Vechile Finance Company 2-3Yrs Exp. @ Seethammadara. ✆ 7569311991

WANTED
మా సంస్థ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నూతనంగా ప్రారంభించబోవుచున్న బ్రాంచిలలో పని చేయుటకు
★ చీఫ్ మేనేజర్స్:M/F కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ
Age: 30 Years & Above
FIXED SALARY+INCENTIVE కూడా ఇవ్వబడును.
CON: P.N.V.SUBRAMANYAM B.S. LAYOUT, VIZAG Ph: 9948441497

WANTED
☛ MARKETING EXECUTIVES
☛ MARKETING MANAGERS
☛ AREA MANAGERS (5 years Experience in Real Estate / Chit Funds / Insurance.)
Fixed Salary / Remuneration, Field allowances, Incentives, Rewards & Commission will be provided
Male / Female
WALK-IN-INTERVIEW on 29, 30 Sept, 1, 2 Oct-2026
P.RAMANA MURTHY Executive Director
✆ 8555066331
Mail Id: pr.ramana@gmail.com
Pravallika Residency, Near Public Library, Srinagar. Corp.Off: VISAKHAPATNAM.

EENADU Classifieds

కావలెను 12th సైన్స్ Age 18-40 హాస్పిటల్స్ వైజాగ్‌లో ఫ్రీగా జాబ్స్ 15-18k ల్యాబ్ అసిస్టెంట్, రిసెప్షనిస్ట్, ఫార్మసీ, క్లర్క్, హెల్పర్ ✆ 8074699673.

హౌస్‌కీపింగ్ మగ/ఆడవారు డార్మిటరీలో పనిచేయుటకు కావలెను. జీతం+ రూమ్+ భోజనం ఇవ్వబడును. ఆసక్తి కలవారు సంప్రదించండి. ✆ 8331838383.

స్వాతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రై॥లి॥ కొరకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను Sr.మేనేజర్స్ * Jr.మేనేజర్స్ హౌస్‌వైవ్స్,రిటైర్డ్‌ఎంప్లాయిస్,యువతీ యువకులు. ఆకర్షణీయమైన కమీషన్, ప్యాకేజ్ ఫ్లెక్సిబుల్‌టైమింగ్. 7702385900, 9441790382.

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, all (డిగ్రీ, B.Tech. Dip. & ITI) కావలెను. Sal: 18-25K, Age 35లోపు, స్పాట్ జాయిన్ ✆ 7995439539

భవిష్యత్ అవసరాల కొరకు ధనము సంపాదించుకునే అద్భుతమైన అవకాశం. Retd./ VRS/ Working అందరూఅర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. పార్వతి. 9000147663, 9701014777

గాజువాకలోగల ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ నందు పనిచేయుటకు బైక్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. పార్ట్‌టైమ్: 20,000 ఫుల్‌టైమ్: 30,000 to 40,000. వ్యాన్ డెలివరీ బాయ్:30,000. ✆ 8978877414, 8885379107.

పరవాడ, పైడిభీమవరం ఫార్మాకంపెనీకి QC,QA,R&D ఫైర్&సేఫ్టీ, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ. 10th- డిగ్రీ, 18K-25K 9963152652, 9121044796

FACULTY/ TEACHERS
Wanted English, accounts, warden for a school in Vizag. Contact: 9010137154
Wanted Primary English Teacher for Santhinagar, NAD, Daffodils School. ✆ 9553300078.

SECURITY GUARDS
వైజాగ్ సిటీలో అన్ని కంపెనీలు, సాఫ్ట్‌వేర్ ఆఫీసులకు సెక్యూరిటీ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. జీతం: 20,000/-, 30,000/- ✆ 9014501540.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.